జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం 14 మే 2026 ◆ పేజీలు : 3





## ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను కాపాడాలి

- ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ మహబూబ్ నగర్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య వెంకటయ్యలూ డిమాండ్




**నారాయణపేట ప్రతినిధి, జూన్ 13, ప్రజాజ్యోతి** ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను కాపాడి యూనియన్ల ఎన్నికలు నిర్వహించాలని మహబూబ్నగర్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ రీజినల్ అధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి వెంకటయ్యలు డిమాండ్ చేశారు శనివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో సిఐటియు

మిగతా 2 లో...




# మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ జూన్ 13 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి,ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్) లో మండల మహిళా సమైక్య సంఘాల మహిళలు, ఏపీఎం సీసీ మరియు వివోఏ లతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, డాక్టర్ సెల్,మెడికల్ మరియు హెల్త్ విభాగం రాష్ట్ర సలహాదారుడు, నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని కోటీశ్వరులుగా చూడటమే మన కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పం అన్నారు. మహిళా సంఘాల ద్వారా పావుల వడ్డీకే రుణాలు అందిస్తూ, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్నాము. ప్రతి మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగేలా, కుటుంబాలకు కొండంత అండగా నిలిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వ పథకాలు నేరుగా మీ చెంతకు చేర్చడమే కాకుండా, మీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళా శక్తిని నమ్మి, వారికి ఆర్థిక భరోసానిస్తున్న మన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మహిళల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుంది ,మనమందరం కలిసి బంగారు అచ్చంపేటను నిర్మిద్దాం అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు ఏటీఎం తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





**కొల్లాపూర్ జూన్ 13 ప్రజాజ్యోతి** కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న బోయలపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాల బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కొన్ని నెలల కిందట రామాపురం దగ్గర బైకు కారు యాక్సిడెంట్ అయినా బాధితుడు కురువ రాజు రోడ్ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నా బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం. అదేవిధంగా బాధితుడు భాగ్యం శేఖర్ కాలు జారి కింద పడి హాస్పటల్ చేయించుకొని తన సొంత నివాసానికి వచ్చిన సందర్భంగా విశ్రాంతి తీసుకుంటున్న బాధితుని పరామర్శించి ధైర్యం చెప్పారు, అనంతరం బోగ్యం చంద్రశేఖర్ బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధితులకు అండగా ధైర్యం చెప్పారు, మాజీ కౌన్సిలర్ రవీందర్ బైక్ పై నుండి కిందపడి గాయాలు అయ్యాయి వారిని కూడా పరామర్శించి అదే విధముగా గ్రామంలో ఉన్న బాధితులను వారి కుటుంబాలను అందరిని పరమశించి ధైర్యంగా ఉండాలి అని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం. వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత



## ప్రపంచం మెచ్చిన విశ్వ నాయకుడు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

- బిజెపి ఎమ్మెల్సీ ఏబీ ఎన్ రెడ్డి




**నారాయణపేట ప్రతినిధి, జూన్ 12, (ప్రజాజ్యోతి)** ప్రపంచం మెచ్చిన విశ్వనాయకుడు భారతదేశ ప్రధానిగా శ్రీనరేంద్రమోదీ గారి నిరంతరం దాదాపు 12+ (4402 days +) సంవత్సరాల కు పైగా విష్వసం అభివృద్ధి ప్రజా సంక్షేమం లో బాధ్యత నిర్వహిస్తూ గతంలోని మొదటి ప్రధాని నెహ్రూ గారి రికార్డ్ ను అధిగమించినందుకుగాను జాతీయ పార్టీ, రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ సమక్షంలో ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్సీ ఏబీ ఎన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కేంద్ర నరేంద్రమోదీ ప్రభుత్వ పథకాలతో ప్రతి అట్టడుగు స్థాయి వరకు చేరే విధంగా పనిచేస్తుందని వికసిత భారత్ దిశగా అడుగులు వేస్తోందని వ్యవసాయ రంగం లో గాని రక్షణ , వైజ్ఞానిక , మహిళ శాశక్తి లో గాని వ్యాపార రంగంలో గాని రైల్వే, విమాన, నౌక విద్య వైద్య పరిశ్రమ రంగంలో రాజకీయాలకు అతీతంగా సబ్ క సత్ సబ్ క వికాస్ ఉదేశ్యం లో 70 సంవత్సరలో ఎన్నడు లేనివిధంగా అభివృద్ధి దిశ గా పరుగులు తీస్తుందని అని మోదీ ప్రభుత్వ సుపరిపాలన వల్లే ప్రజాదరణ లో మూడో సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దేశ పురోగతికి

మిగతా 2 లో...

## రాయికోడులో రేపటి నుండి ఉచిత వైద్య శిబిరం

- **ఎలాంటి మందులు లేకుండా చికిత్స నయం**

**నర్వ జూన్ 13 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడు గ్రామంలో ఈనెల 15 ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ రాజయోగ కేంద్రం రాయకోడు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఈనెల 15 నుండి 20 తారీకు శనివారం వరకు ఐదు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, మందులు లేకుండా మోకాళ్ళ నొప్పులు,, కీళ్ల నొప్పు, థైరాయిడ్ మూల శంక, నడుము నొప్పులు, తుంటినొప్పి ఎసిడిటీ వెరికోస్ వెయిన్స్, తలనొప్పి అధిక బరువు గ్యాస్టిక్ మానసిక శోభ, మెడ నొప్పి రక్తపోటు పక్షవాతం మధుమో హమ్, కన్ను ముక్కు చెవి సంబంధిత సమస్యలు మరెన్నో సమస్యలకు మందులు లేకుండా పరిష్కారం చేయబడమని తెలిపారు, మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పుల కోసం జర్మన్ టెక్నాలజీ ద్వారా స్పెషల్ చికిత్స చేయబడును, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండల పరిధిలో ప్రతినిధి చేసుకోవాలని తెలిపారు.

## రైతుల మన్ననలు పొందిన ఏఈఓ నార్య నాయక్‌కు ఘన వీడ్కోలు




**చిన్నంబావి, జూన్ 13 (ప్రజాజ్యోతి)** రైతుల సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందించిన వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ ఆర్. నార్య నాయక్‌కు పెద్దమారూర్ గ్రామ రైతులు,ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, మాట్లాడుతూ, నార్య నాయక్ ఎనిమిదేళ్లపాటు రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. రైతులు ఎదుర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన సేవలు రైతులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, కే. లక్ష్మయ్య, వార్డు సభ్యుడు పురేందర్ నాయుడు, మాజీ సర్పంచ్ కల్వకోలు ఉషన్నయ్య, పరుశరాముడు, గడ్డం నరహరి, మద్దిలేటి నారాయణరావు, గొల్ల స్వామి, ములకలపల్లి నరసింహ, బోయ ఉత్తరయ్య, ముగి పెద్ద ఎల్లయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి...)



కార్యాలయంలో జరిగిన ఆర్‌టిసి ఎస్ డబ్ల్యూ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు హాజరై ప్రసంగించారు. ఏప్రిల్ 22 నుంచి 24 వరకు జరిగిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రతకు భంగం కలిగించకుండా విలీన ప్రక్రియను ప్రారంభం చేయాలన్నారు. పే స్కేల్ 11 శాతం పెంచాలన్నారు. టికెట్ లేని ప్రయాణికునికి 500 జరిమానా వేయడంతో వేసినట్లుగానే సదరు కండక్టర్ కూడా జరిమాన వేయాలని mv చట్టం 178 ఉన్నప్పటికి అధికారులు మాత్రం కేసు కట్టి ఉద్యోగాల నుంచి తొలగించే పద్ధతిని మానుకోవాలని హితవు పలికారు. ఏం వి యాక్ట్ 178 ప్రకారం సదరు కండక్టర్ పై కేసు నమోదు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీని అధికారులు ఉల్లంఘిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట సెక్యూరిటీ గార్డ్స్ ను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు .సిఐటియు జిల్లా నాయకులు జీ వెంకట్రామిరెడ్డి, బండమీది బలరాం తదితరులు పాల్గొన్నారు నూతన కమిటీ ఎన్నిక నారాయణపేట ఆర్టీసీ డిపో ఎస్డబ్ల్యుఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు . గౌరవ అధ్యక్షులుగా వెంకట్రామిరెడ్డి సిఐటియు . అధ్యక్షులుగా అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు చంద్ పాషా ప్రధాన కార్యదర్శి రాజు సహాయ కార్యదర్శి కాషన్నా. ప్రచార కార్యదర్శి ఉసేన్ కోశాధికారి నాగిరెడ్డి తదీతరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి ఉచిత వైద్య శిబిరం విజయవంతం

- **సర్పంచ్ క్యామ మల్లయ్య**

**వంగూరు జూన్ 13 ( ప్రజా జ్యోతి )** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ క్యామ మల్లయ్య,ఉప సర్పంచ్ మాడుగుల రామస్వామి, గుమ్మకొండ శివరాజు,ఎన్నమల్ల అనంతరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయిందని గ్రామ సర్పంచ్ తెలిపారు.గ్రామ సర్పంచ్ క్యామ మల్లయ్య మాట్లాడుతూ రంగాపూర్ గ్రామం మరియు పరిసర ప్రాంత




గ్రామాల ప్రజలు వారి యొక్క పిల్లల అనారోగ్య సమస్యలు ఏవైనా ఉంటే ఉచిత వైద్య శిబిరంలో చూపించవలసిందిగా కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు పేద పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చూపించుకునే స్తోమత లేని ఎంతోమందికి ఈ ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో సుమారు 145 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి డాక్టర్లు ఎల్ అర్జున్ చౌహన్,డాక్టర్ బి గోపాల్ కృష్ణ,హాస్పిటల్ అడ్మిన్ భాస్కర్ రెడ్డి,సిబ్బంది, వార్డు మెంబర్స్,పిల్లలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడుగుల రామస్వామి మేకల కృష్ణయ్య గుమ్మకొండ శివరాజు, ఎన్నమల్ల అనంరాములు, గ్రామ ప్రజలు,గ్రామ పెద్ద,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## బీఆర్ఎస్ నాయకులు, ఆధ్వర్యంలో ఏఈఓ నార్య నాయక్‌కు ఘన వీడ్కోలు

- **నార్య నాయక్ బదిలీ.. భావోద్వేగంగా వీడ్కోలు పలికిన రైతులు**

**చిన్నంబావి, జూన్ 13 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న నార్య నాయక్‌కు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆయన సేవలను గుర్తిస్తూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, నార్య నాయక్ తన పదవీకాలంలో రైతులు, కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా చేరవేసి విశేష సేవలు అందించారని కొనియాడారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వ్యవసాయాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మూగి నరేష్ యాదవ్, వార్డు




సభ్యుడు కిరణ్, రైతులు భగవంత్ రెడ్డి, రంగస్వామి, వెంకటేష్, రామ్, తిరుపతి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వెంకటయ్య, తిప్పయ్య, సురేష్, శివ, మధు, శ్రీకాంత్, రామ కృష్ణ, సత్యనారాయణ, కృష్ణయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం నార్య నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రపంచం మెచ్చిన విశ్వ నాయకుడు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ





(మొదటి పేజీ తరువాయి...)

తోడ్పడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి సీనియర్ నాయకులు కొండయ్య గారు రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రఘురామయ్యా గౌడ్ గారు రాష్ట్ర స్పోక పర్సన్ నాగేంద్ర గారు సంగారెడ్డి ఇంచార్జి పగడకుల శ్రీనివాస్ గారు బంటు రమేష్ గారు పేట మున్సిపల్ వైస్ చైర్మన్ మంజులా జి ఆర్ రెడ్డి లక్ష్మీ గౌడ్ వెంకటయ్య రఘువీర్ యాదవ్ శ్రీనివాస్ ముఖ్య నాయకులు కౌన్సిలర్లు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నంబావి, జూన్ 13 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు ఒక్కచోట వేదికపై కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను పాఠశాలలో వారు కలుసుకున్నారు. పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఆప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఎంతోకాలంగా దూరంగా ఉన్న మిత్రులందరూ ఒకచోట చేరిన వేళ ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని చిన్ననాటి అల్లరిని.. తరగతి గదిలో చేసిన చిలిపి పనులను నెమరువేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న ప్రతిఒక్కరూ తాము ప్రస్తుతం ఏయే రంగాల్లో స్థిరపడ్డామో వివరిస్తూ తమ అనుభవాలను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, తాము ఈరోజు ఈ స్థితిలో ఉండటానికి వారి మార్గనిర్దేశనమే కారణమని కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డి, విష్ణు, ఈశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మోహన్, నిర్మల మేడం, అటెండర్ బొజ్జన్నతో పాటు పూర్వ విద్యార్థులు మహేష్, మూగి నరసింహ, సుభాష్, సంతోష్, మక్బూల్, భాస్కర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కే.విష్ణు, సురేష్, యస్.కళావతి రాజేశ్వరి, ప్రియాంక, లక్ష్మి, రేణుక, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి, గోవిందమ్మ, నాగమణి, గోకరి, మహబూబ్, మహేశ్వరి, పరశురాముడు, రాముడు, భాస్కర్, నరేష్, వెంకటరాముడు, మాధవస్వామి, వెంకటేశ్వర్లు, నరేందర్‌శెట్టి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి బిజెపి ద్వారానే సాధ్యం





- 21 వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ కమలాపూర్ ప్రభాకర్

నారాయణపేట ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపి ద్వారానే సాధ్యమని వార్డు కౌన్సిలర్ కమలాపూర్ ప్రభాకర్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో వార్డులోని గణపతి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. మోడీ పాలన లో సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాల సంక్షేమం బిజెపి ద్వారానే సాధ్యమన్నారు. ముఖ్యంగా దేశ రక్షణ విషయంలో తమ ప్రభుత్వం ముందుంది అన్నారు. దేశం గర్వించదగ్గ నిర్ణయాలతో దేశ రక్షణ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. సూర్యకాంత్ టక్ , కోన మల్లికార్జున్, రవి నగరి కిషోర్, దత్తు కమలాపూర్, సంతోష్ ముదిరాజ్, సిరిగిరి అరవింద్, భోగం అన్వేష్ , చెన్నకేశవులు, అనూప్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

**మల్దకల్ జూన్ 13(ప్రజా జ్యోతి ):**ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,అర్చకులు మధుసూదనాచారి,రవిచారి,ధీరేంద్ర దాస్,శశాంక,పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం,చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,చంద్రశేఖర్ రెడ్డి,సవారన్న,రాముడు,తదితరులు పాల్గొన్నారు.

## పూటన్‌పల్లి వద్ద కోర్టు నిర్మాణం చేపట్టాలి

- విద్యార్థి,యువజన సంఘాల డిమాండ్



**గద్వాల జూన్ 13(ప్రజా జ్యోతి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పూటన్‌పల్లి సమీపంలో ప్రతిపాదిత కోర్టు నిర్మాణ స్థలాన్ని శుక్రవారం విద్యార్థి,యువజన సంఘాల నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పూటన్‌పల్లి ప్రాంతంలో కోర్టు నిర్మాణం చేపడితే జిల్లా ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.కోర్టు ఏర్పాటు వల్ల ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతమిచ్చి, వ్యాపార,వాణిజ్య కార్యకలాపాలు వేగవంతమవడంతో పాటు గద్వాల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ప్రజల అవసరాలు,భవిష్యత్ అభివృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కోర్టు నిర్మాణ పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాష,సీపీఐ(ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు జమ్మిచేడు కార్తీక్,యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్‌పల్లి రంగస్వామి,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బిరిల్లి దానయ్యతో పాటు మహేష్, పరుశరామ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత ఎర్ర గొల్ల నారాయణ కన్నుమూత



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఎర్ర గొల్ల నారాయణ వయ సు 55 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య కిష్టమ్మ ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా వైద్యుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్** . మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఎర్ర గొల్ల నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది శనివారం రోజు గ్రామంలో మృతుడి అంత్యక్రియల కార్యక్రమంలో ప్రజా వైద్యుడు ప్రజా వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, తాళ్ల కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ విజయకుమార్, అక్కల చంద్ర శేఖర్ గౌడ్ గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాకపోకలకు అడ్డుగా ఉన్న కంపచెట్ల తొలగింపు

- గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని వల్లభాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా పెరిగిన కంప చెట్లు వాహనదారులకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో శనివారం రోజు గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఆధ్వర్యంలో కంప చెట్లను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెసిపి సహాయంతో రహదారి పక్కన విస్తరించి పెరిగిన కంపచెట్ల తొలగించి రాకపోకలకు అనుకూలంగా మార్గాన్ని శుభ్రపరచమన్నారు. ఈ రహదారిపై నిత్యం గ్రామస్తులు రైతులు విద్యార్థులు ప్రయాణిస్తున్న సందర్భంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండేదని ప్రజల భద్రత దృశ్య ఈ చర్య చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించారు. రహదారులు పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు. ప్రజల సౌకర్యమే మా లక్ష్యం సమస్యల పరిష్కారమే మా బాధ్యత అని సర్పంచ్ స్పష్టం చేశారు.

## మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలో విశేష పూజలు

- -భక్తులకు అన్నదాన సేవ



**మల్దకల్ జూన్ 14(ప్రజా జ్యోతి ):**ఆదిశిలా క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామి,గోవిందరాజస్వామి, లక్ష్మీదేవి, ఈశ్వర ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు.దేవాలయానికి విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన సత్రంలో నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన పరుశురాముడు–శారదమ్మ, సమారన్న–రాజేశ్వరి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ చైర్మన్ శ్రీకృష్ణమాన్య పట్వారి ప్రహ్లాద్‌రావు,ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలను స్వామివారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు, రవి, చంద్రశేఖర్‌రెడ్డి,సర్పంచ్ భర్త గోపాల్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట నియోజకవర్గం నీ చిన్న చూపు చూస్తున్నారు

- టిఆర్ఎస్ పార్టీ (తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన)జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి )

అప్పక్ పల్లి. కోటకొండ కోయిల్ కొండ రోడ్డు అసంపూర్తి గా ఉన్న రోడ్డు ను వెంటనే పూర్తి చెయ్యాలి అని సిపిఐ యం ల్ మాస్ లైన్ పార్టీ చేస్తున్న పాదయాత్ర, మహా ధర్నా. రాస్తారోకో కు టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తున్న ది అని టిఆర్ఎస్ పార్టీ నారాయ ణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ చెప్పారు ఈ రోడ్లను వెంటనే పూర్తి చెయ్యాలి అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిని డిమాండ్ చేస్తున్నాం ఈ ధర్నా కు రావాల్సింది గా సిపిఐ యం ల్ మాస్ లైన్ పార్టీ నాయకులు కాశినాథ్ గారుబి నర్సింహా పార్టీ మండలం సెక్రటరీ, ఎదురింటి నర్సింహా జి పి వర్కర్స్ జిల్లా అధ్యక్షులు వారి బృందం ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ గారిని ఆహ్వానం చేసినారు వారికీ ధన్యవాదములు తెలిపారు శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ నాయకులు విట్లపూర్ బీషాప్ప, నర్సింహా గుట్టల పాల్గొన్నారు.